
# నెక్స్ట్  ట్రెయిన్

గంటి .... రాయ్

అదృష్టరేఖలనూ, ఆశాకిరణాలనూ, వెతుక్కుంటూ తిరుగులాడే మానవునిలాగ, రైలు ఆ స్టేషన్‌ను వదలి మరొక స్టేషన్‌కు వెళ్ళిపోతున్నాది.

అది వదలుతున్న పొగ కొండప్రక్కనుంచి లేచి, ఒక క్షణమాత్రం సూర్యరశ్మిని అడ్డివేసి, మరొక క్షణంవరకూ కనబడి మాయమైపోతుంటే, అనంతస్థలంలోకి దిగజారిపోతున్న ఆ పొగకు చెట్లు తల ఊపి పచ్చజెండా చూపుతున్నాయి.

స్టేషన్ వరండాలో వున్న బొక్కుబెంచీమీద పడుకొక్కొని, అప్పుడే కొన్న "ది రిటర్న్ ఫ్రమ్ బర్మా" అన్న పుస్తకం చదువుతున్నాను. సిగరెట్టు ముట్టించాలని బుద్ధిపుడితే, చదువుతున్న పుస్తకానికి వేలు ఆనవాలు పెట్టి, యిటూ అటూ చూశాను.

మళ్లీ ట్రెయిన్‌కోసాన్ని ప్లాట్‌ఫారమ్‌మీదకు ప్రయాణీకులు వచ్చేస్తున్నారు.

పోర్టర్ల కేకలు, మూడు నాలుగు భాషలలో కొన్ని వందల కంఠస్వరాలు, ఏడెనిమిది జాతుల వ్యక్తులు, అనేకరకాల ముఖాలు.

కొద్ది నిమిషాలలోనే యీ సంగతులన్నీ మరిచిపోయి పుస్తకం చదువుటలో పడ్డాను. బర్మాపైని జపాన్ సైన్యాల దాడినీ, రంగూన్ పతనంనాటి దృశ్యాలనూ, కన్నులకు కట్టినట్టు వర్ణిస్తున్నాడు మేజర్ హ్యామ్.

పది పదిహేను పేజీలు చదివేను. దూరాన రైలు యేదో కూత పెట్టింది.

బద్ధకంగా బుర్రయెత్తి కూత వచ్చినప్రక్క చూశాను.

రెండవలైనుమీదికి ఏదో గుడ్సుబండీ వస్తున్నది. ఎవరో ఒకావిడ బెంచీ ఆ కొసని కూర్చుంటున్నాది.

నేను చప్పున లేచి సర్దుకొని కూర్చున్నాను.

తనచేతులో గొడుగును బల్లప్రక్క పెడుతున్నాది. అప్పుడే వచ్చిందన్నమాట! లేక చాలా సేపటినుంచి కూర్చున్నాది కాబోలు! ఆవిడ ఏమనుకుందో యేమిటో?

ఒకరిద్దరు ఆగి మాప్రక్క చూసి వెళ్ళిపోయారు.

ముప్పై ముప్పైఅయిదు సంవత్సరాల వయస్సు ఉంటుంది లేక హెచ్చుంటే అలాగ కనబడుతున్నాదో!

కాని మెరసిపోతున్న ఒకటిరెండు పలితకేశాలు దృష్టిని ఆకర్షిస్తున్నాయి. తెల్లటి ఖద్దరు చీర, ఎర్రపట్టు రవిక వేనిటీ బ్యాగ్ ఒకచేతితో పట్టుకుంది. ప్రక్కనే ఆనాటి పత్రికా ఏదో పుస్తకం ఒకటీ ఉన్నాయి.

అంటే బాగా చదువుకున్నదన్నమాట!


పొట్టీ పొడుగూ కాకుండా మధ్యస్థంగానే ఉన్నా ఏదో విచారకర వాతావరణను సూచించే ఠీవి కనిపించింది.

దూరంగాఉన్న కొండలప్రక్క చూస్తున్నాది ఆవిడ. నేను ఏ ఆలోచనా లేకుండానే అనిశ్చయంగానే ఆమె ముఖాన్ని పరీక్షగా చూశాను.

సున్నితమైన లలితమైన ముఖం, కొద్దిగా వంగిన ముక్కు, విశాల ఫాలభాగం, చిన్న గెడ్డంలోని గుంట.

ఆమెను యింతకుముందెక్కడో చూశానని అనుమానం.

చాలా అంతకత్తె గాదు. కాని, కొన్ని యేళ్ళకుపూర్వం అందకత్తె అని నిశ్చయంగా చెప్పగలము. ముఖంలో ఏదో ప్రత్యేకమైన వ్యక్తిత్వ సూచకమైన కళ—బహుశః హృదయాంతరా



BHARATI

# గంటకు ఎక్కువ ఉత్పత్తి ★

అచ్చుపనిలో త్వరితగతి కావలసినప్పుడు మీకు 'భారతి' కంటే ఎక్కువ తృప్తిని ఇచ్చే యంత్రం మరి ఒకటి లేదు. ఈ అపూర్వ అచ్చు యంత్రము ఈనాటి యంత్రపు ఏర్పాటులతో, సరికొత్త విధానాలతో నిర్మితమైంది. గంటకు ౨,౮00 కాపీలు కొట్టును. అచ్చు పనితనములో, తక్కువ వ్యయంతో నడపడంలో, గట్టితనములో, గజిబిజిలేని నిర్మాణములో ఇతర యంత్రములకంటే మేలితరమైంది. అక్ డెమ్మీ, ఫూల్ స్కాప్, క్రౌన్ ఫోలియో సైజులలో దొరుకును.

అందమైన అచ్చు
సమగ్రమైన సిరా
సరఫరా ఏర్పాటు

★


కాలితో కాని
పవర్ తో కాని
నడపవచ్చు.

# భారతి అచ్చు యంత్రము

**THE INDIA MACHINERY CO., LTD.**
**29, STRAND ROAD, CALCUTTA**
**Managing Agents : DASS BROTHERS**
PHONE: CAL. 3385 GRAMS: "MARVELLOUS"

A. A. S.

★ ది ఇండియా మెషినరీ కంపెనీ లిమిటెడ్., 29, స్ట్రాండ్ రోడ్, కలకత్తా. ★
మేనేజింగ్ ఏజెంట్లు: దాస్ బ్రదర్సు.



మెత్తలతో కూడిన సోఫా లమర్చబడ్డ కొత్తనమూనా గృహం. ఇటీవల లండన్‌లో జరిగిన గృహప్రదర్శనంలో ప్రదర్శితమైంది.

కోలలో మెసలుతూ, లింగదేహాన్ని పట్టిపోయి తీరని దుఃఖమో, నిర్భర విచారమో ముఖంమీదకు వ్యాపింపజేస్తున్న ఛాయల ప్రతిబింబమేమో ఆ కళ అనిపించింది—దృష్టిని ఆపట్టింది.

రెండు రోజులనుంచి తల్లి కనబడకపోతే జాలిగా చూస్తూ ఏమని ప్రశ్నించాలో తెలీకుండా ఉండే లేగ కళ్ళలోని కళ అది.

ప్రక్కనుంచి చూస్తే ఆమె దృష్టిలో జీవిత పరమావధిని నిర్ణయించుకున్న వ్యక్తి చూపులలోని తీక్ష్ణత ఉంది. కాని మనప్రక్క తిప్పితే చాలా జాలిగా ఉంటాయి ఆ చూపులు.

ఆమె ఎదురుగా ఉన్న చెట్లవైపో, కొండల వైపో జాలిగా చూస్తున్నాది. కాని నిశ్చయంగా ఆ వైపే చూస్తున్నాదని చెప్పలేము. ఆ పెద్ద కళ్లు అటుప్రక్క తిరిగి ఉన్నాయి. కాని అన్ని ప్రక్కలా చూస్తున్నాయేమో నని అనుమానం!

ఆవిడను ఎక్కడో చూశాను.

ఎక్కడో జ్ఞాపకం తెచ్చుకోవాలని ప్రయత్నిస్తూ పుస్తకంలోకి చూస్తున్నాను.

ఆమె చీరకున్న ఎర్ర బంగాలీ అంచూ, ఎర్ర రవికా ఆ సంధ్యాకాంతులలో మెరసి నా ఆలోచనలను అడ్డుతున్నాయి.

నాకు చూసిన ముఖాలను మరచిపోవడం, చూడని ముఖాలను చూశానని అనుకోడం అలవాటే కాని ఆలోచించినకొద్దీ ఆవిడను ఎక్కడో చూశాననీ నాకు బాగా తెలిసిన వ్యక్తేననే అనుమానం స్థిరపడుతున్నాది.

ఆమెప్రక్క మళ్లీ చూశాను.

ఆమె ఏ దగ్గరబంధువునో ఆత్మీయుణ్ణో పోగొట్టుకొని ఆ భౌతికశరీరంకోసం కనిపెట్టుకొని కూర్చున్నట్టున్నాది.

ఆమెమీదనుంచి వస్తున్న గాలికూడా ఒక ఠీవితో ఒక జాలిని కల్పించే చలనంతో ముందుకు వస్తున్నట్టున్నాది.

ఇప్పటివరకు ఆవిడను నేను ఎక్కడా చూసినట్టు లేదు. కాని ఎక్కడో ఎప్పుడో చూసినట్టూ "అమ్మా" అని పిలిచినట్టూ ఆవిడ పాదాలదగ్గర కూర్చొని మాటలు నేర్చుకున్నట్టు, మనసునా మనసునకు అతీతంగా ఉన్న లింగదేహం చెప్తున్నాయి.

ఇంతలో ఒక యువకుడు ఆమెదగ్గరకు వచ్చి వినయంగా వంగి ఆమెతో చెప్పేడు: "ట్రెయిన్ రెండు గంటలు లేటుటండి"

ఆమె దృష్టి తిప్పకుండానే అన్నాది "రెండు గంటలు లేటా? ఇంటికి కబురు పెట్టు. స్టాల్‌కి వెళ్ళి పేపర్ పట్టుకురా"

ఈవిడ మెయిలుకోసాన్ని నిరీక్షిస్తున్నాది అన్నమాట !

పిల్లలు వస్తున్నారు కాబోలు! లేక భర్త వస్తున్నాడో !

అప్రయత్నంగా బొట్టు వెతికాను, బొట్టు లేదు. భర్త లేడేమో ?

అయినా నిశ్చయంగా చెప్పలేము. బొట్టు మానేదంకూడా యిప్పటి ఫాషన్‌లలో ఒకటి !

ఆవిడ నన్ను పరీక్షగా చూసింది.

ఆ దృష్టి నా హృదయంలోని మారుమూలలలోకికూడా ప్రవేశించి నాలోని రహస్యాలను దిగంబరంగా యీవలకు లాగుకొనివచ్చి నిలబెట్టి పరీక్షించి విలువలేని వస్తువులుగా పరిగణించి పారేస్తున్నట్టు కనబడ్డాది.

నా పుస్తకంమీదకు దృష్టిని తిప్పి "డాక్టర్ హ్యూమ్ కాదండీ అది ?" అని ప్రశ్నించింది.

ఆవిడ ప్రశ్నిస్తుందనీ అందులోనూ, ఆ ప్రశ్న అడుగుతుందనీ నేను అనుకోలేదు. ఆ ప్రశ్న వెంటనే బోధపడలేదు.

ఆమె కంఠస్వరం చాలా పరిచితంగానే ఉంది కాని నిశ్చయంగా చెప్పలేకపోతున్నాను.

దృష్టులలోనున్న విచారరేఖలు లేకపోయినా ఆ స్వరం వినగానే ఆలాపనలో వీణాతంతువు తెగటం జ్ఞాపకంవచ్చింది. ఏదో అవ్యక్తం, అనిశ్చయం అయిన జాలిని కలిగిస్తుంది.

"అవునండీ" అన్నాను కొద్దిగా సర్దుకొని.

ఆవిడ నా ప్రక్క పరీక్షగా చూసింది. బహుశః నన్ను ఎక్కడో చూసినట్టున్నాది కాబోలు ఆవిడకు కూడా !

"ఎక్కడ చూశానో జ్ఞాపకం లేదుకాని మిమ్మల్ని ఎక్కడో చూసినటున్నాదండీ" అంటుంది అనుకున్నాను.

కాని ఆవిడ అన్నమాటలు యివి: "హ్యూమ్ అన్నీ అబద్ధాలే వ్రాశాడండీ. నూటికి తొంభైతొమ్మిది అబద్ధాలే !"

"మేజర్ హ్యూమ్ అంటే యెవరో అతని గ్రంథంలోని అధికృత యేమిటో యీవిడకు ఏం తెలుసు ?" అని అనుకున్నా.

ఆవిడ నాభావాన్ని గ్రహించినట్టుగా అన్నాది: "రంగూన్ మీదకు జపాను సైన్యాలు దండెత్తిన నాటికి హ్యూమ్ బర్మాలో సైన్యాధ్యక్షుడై యుండవచ్చు కాని బర్మా ప్రజలగురించి ఏమీ తెలీదు. భారతీయులూ, భారతీయసైన్యంగురించి అసలే తెలీదు."

"అలాగా అండి" అన్నాను బైటకు బిగ్గరగా.

కాని మనస్సులో అనుకున్నాను "ఈవిడకు బర్మా అంటే యేమిటి తెలుసు ? మ్యాపులోనైనా సరిగా చూపించగలదో లేదో! ప్రాగ్దేశాలగురించి ఏ పాశ్చాత్యుడు వ్రాసినా విమర్శించే 'మోడర్నిజమ్' గాబోలు యిది.

ఆవిడ మెల్లిగా అన్నాది—"నేను చూసినంత వరకూ బర్మావారికికూడా జపాన్ అన్నా దాని నాజీ విధానమన్నా అసహ్యమే! 'బర్మా' అంటే వారు ప్రాణాలనిస్తారు. మనం మన దేశాన్ని ప్రేమిస్తున్నట్టే—బహుశః అంతకంటే అధికంగా కూడానేమో వారు బర్మాను ప్రేమిస్తారు. హ్యూమ్ వాళ్ళకు దేశభక్తి లేదంటాడు."

ఆవిడ మాటలలో స్వరంలో ఏమీ ఆవేశం లేదు. తన పిల్లలకు ప్రపంచంలోని నగ్నసత్యాలను బోధపరచుకుంటున్న ఉపాధ్యాయుడి స్వరం అది !

"భారతీయ సైన్యం పారిపోయిందనీ, బర్మా సైన్యం జపానుతో కలిసిపోయిందనీ అంటాడు హ్యూమ్. అదంతా శుద్ధాబద్ధం అక్కడ ఉన్న ఆంగ్లేయ సైన్యం ముందుగా పారిపోయింది. అందుచేత వీరు గత్యంతరం లేకుండా లొంగిపోవలసివచ్చింది."

తాను చెప్పింది నేను వింటున్నానో లేదో చూడడానికి కాబోలు ఆగింది.

నేను వింటున్నానని ఋజువు చెయ్యటానికి అన్నాను "కాని ప్రతీ దేశంగురించి మంచి ఒకరూ, చెడ్డ ఒకరూ చెప్తుంటారు."

ఒక క్షణమాత్రం తీక్ష్ణంగా చూసింది. పొందటిలో స్వరంలోకూడా తీవ్రత ఉన్నా తర్వాత సర్దుకున్నాది.

"నేనా విమర్శ మరో పుస్తకంలోంచో, పత్రికలోంచో చెప్పటంలేదండి; అదంతా నా అనుభవం !"

ఈవిడ బర్మా కాందిశీకురాలు కాబోలు !

"మీరు బర్మాలో ఉండేవారా?" అని అడగక తప్పలేదు. అడిగేను.

"అవునండీ రంగూన్ పైకి జపాన్ సైన్యాలు దాడిచేసిన నాటివరకూ మేము రంగూన్‌లోనే ఉండేవాళ్లము. ఆవేళ బయలుదేరి యీ దేశం వచ్చేశాం. మా అబ్బాయి మాత్రం అక్కడే వున్నాడు..."

ఆఖరివాక్యం యేదో జీవితరహస్యాన్ని వెల్లడి చేస్తున్నట్టు, ప్రియురాలు ప్రియుడి చెవులో ప్రేమరహస్యాలు చెప్తున్నంత మెల్లిగా నాజూకుగా చెప్పింది.

నేను ఒక క్షణం ఆగి ప్రశ్నించాను: "ఇప్పుడు మీ అబ్బాయి ఢిల్లీలో ఉన్నాడా?"

ఆమె జాలిగా నాప్రక్క చూసి, తల రెండో ప్రక్కకు తిప్పుకొని దూరాన నిశ్శబ్దంగా, జాలిగా, సానుభూతితో మానవ సంఘాన్ని, దాని హీనత్వాన్ని చూస్తున్న కొండలప్రక్క చూస్తూ అంది "బర్మాలోని ఆఫీసులన్నీ ఢిల్లీ వచ్చేశాయి. అందుచేత ఢిల్లీలోనే ఉన్నాడేమో లేక కలకత్తాలో ఉన్నాడేమో."

నాకు బోధపడలేదు యెందుచేత అంత అనిశ్చయంగా చెప్తున్నాదో!

"మీరు చెప్పినది నాకు బోధపడలేదండీ" అని చెప్పే బాగుండదని మీరు యిక్కడే ఉంటున్నారా? అని ప్రశ్నించాను.

"అవునండీ అసలు మమ్మల్ని యిక్కడికే పంపించేశాడు అబ్బాయి. ఈ ఊళ్లో మా బంగళా భూములూ ఉన్నాయి లెండి. అప్పటినుంచీ యిక్కడే ఉంటున్నాను."

"అఁహాఁ! జపాన్ వారి దాడి ఉంటుందని ముందుగానే తెలిసిందన్నమాట."

"మేము దాడిని ప్రతీ నిమిషం ఎక్స్పెక్టు చేస్తూనే ఉన్నాము."

కొంచెం నా ప్రక్కకు జరిగి ఆటలలో ఫస్టు ప్రైజు తనకెలాగ వచ్చిందో తల్లికీ, తండ్రికీ చెప్తున్న అమ్మాయి గొంతుకతో చెప్తున్నాది:

"మా అబ్బాయి ఆవేళ పదిగంటలకే ఆఫీసుకు వెళ్ళిపోయాడు. భోజనంచేసి ఆఫీసు తొందరలో


ఆనందవాణి

పోస్టుబాక్సు నెంబరు

1583

చందాదారులు, వ్యాసకర్తలు, ఏజెంట్లు తాము ఆనందవాణికివ్రాసే ఉత్తరాల చిరునామాలో పై నెంబరును తప్పక ఉదాహరించవలెను. లేనిచో మాకు ఆ జాబులు చేరడంలో ఆలస్యం జరగవచ్చు.

—మేనేజరు


మధ్యాహ్నం కాఫీ పట్టుకెళ్ళలేదు. 12 గంటలకు కాఫీ చేదామనుకుంటుంటే అబ్బాయి వచ్చి ప్రయాణం అని చెప్పాడు. యుద్ధం ప్రారంభమైన మర్నాడే పెద్ద సామానులన్నీ యిక్కడికి పంపించేశాం. చిన్న సూట్‌కేసుల్లో మా సామానూ, కావలసినంత డబ్బూ తీసుకొని బయలుదేరాం. ఏరోడ్రోమ్‌దగ్గరకు తానే తీసుకొచ్చాడు. అక్కడ రెడ్‌క్రాస్ ప్లేన్‌మీద మమ్మల్ని ఎక్కించేసి అక్కడ సెలవు దొరకగానే వారం పదిరోజులలోనే వచ్చేస్తానన్నాడు."

ప్రపంచంలోని విషాలన్నిటినీ విచారాలన్నిటినీ భరించగల మహాశక్తినీ, అమానుష శక్తినీ, వరమిమ్మని దేవిని ప్రార్థించే భక్తుని దృష్టుల తీక్ష్ణతతో తల వంచుకొని, విచారంగా నిట్టూర్పులు విడుస్తున్న చెట్లవైపూ అప్పుడే వస్తున్న అంధకారంలోకి చూస్తూ అంది:

"పాపం నాయనకు కాఫీ పంపించకుండానే వచ్చేసాను."

అన్ని దిక్కులూ కలయచూస్తున్నట్టుగా ఆమె కళ్ళు మెరిశాయి. ఆమె నిట్టూర్పునకు కాబోలు ప్రక్కనున్న పొద గలగలలాడింది. ఒక్కక్షణం ఆగి చెప్పింది: "వాళ్ల చిన్న చెల్లెలికోసాన్ని, పాళ్లకున్న సీసాలూ, బిస్కత్తుల డబ్బాలూ తెచ్చియిచ్చాడు."

PANDYAN INSURANCE COMPANY LIMITED

# పాండియన్
# ఇన్సూరెన్సు కంపెనీ,
# లిమిటెడ్.

(ఇండియాలో స్థాపితము)

ఉన్నత సేవ చేయుచున్నది
అగ్ని. మోటారు. ప్రమాదములు
మొదలగు భీమాలను నిర్వహించును.

మొత్తం ఆస్తులు
రూ. 65,00,000 దాటినవి.

హెడ్డాఫీసు:
మధుర

బ్రాంచీలు:
బొంబాయి, అహమ్మదాబాదు,
కలకత్తా, రావల్పిండి.

ప్రిన్సిపల్ ఏజంట్లు:
మెసర్సు ఏ. & ఎఫ్. హార్వీ
లిమిటెడ్.
మధుర వగైరా.

మెసర్సు కె. ఎం. ఎస్.
లక్ష్మణయ్యర్ అండ్ సన్స్.
మధుర, తిండివనం, మద్రాసు, నగరి,
బెజవాడ, కాకినాడ, విజయనగరం సిటీ.

అగ్నిపర్వతాలలోంచీ సహారా యెడారులలోంచీ కొట్టిన వేడిగాల్పులను జ్ఞాపకం తెచ్చాయి ఆమె నిట్టూర్పులు. బహుశః, ప్రకృతి రేకెత్తిస్తున్న భావాలు, నిర్దిష్టస్థానం లేని, అర్థం తెలియని ఇంజను బళ్ళలాగ ఆమె తలలో, హృదయంలో పరుగులు పెడుతున్నాయి కాబోలు!

ఆమె కథనం విందామన్న ఆతృతతో, నేను "ఆహా" అన్నాను.

ఆమె ఒక క్షణం ఆగి చెప్పటం ప్రారంభించింది:

"మేమూ బయలుదేరాం. పట్టణంమీదికి జపాన్ విమానాలు వచ్చిపడ్డాయి. అది ఒక వర్ణనాతీతమైన దృశ్యం. లక్షలకొద్దీ మంది— జాతి మత వివక్షత లేదు. స్త్రీ పురుష భేదం లేదు. చిన్నా, పెద్దా తారతమ్యం లేదు. గోషా, బీదా అన్న అభిప్రాయాలు లేవు. ఎక్కడికో, యెందుకో, తెలీకుండా ఆ ప్రాణాలకోసాన్ని వెర్రి పరుగులు పెడుతున్నారు.

కొద్దిపాటిగా నా ప్రక్కకు జరిగి అన్నాది:

"మధ్య దారిలో మా విమానం పాడయింది. మేము 50 మైళ్ళు నడవవలసి వచ్చింది. ఆ నడకలో మేం పడ్డ బాధలు అబ్బ!-తినటానికి తిండీ త్రాగడానికి నీరూ లేవు. మాతోపాటు చావును వెతుక్కుంటున్న పథికులలాగ వేలకొద్దీ మంది ప్రజ."

ఒక క్షణం ఊపిరి అందక కాబోలు ఆగి, తిరిగి చెప్పటం ప్రారంభించింది:

"ఎంతేసి ఆత్మీయులైనా సరే నడవలేక పోతే అంతే. వాళ్ళని అలాగ వదిలేసి వచ్చివేసే వారు. ఆ నిమిషంలో ప్రతీ వ్యక్తి కోరికా ఒక్కటే. తన ప్రాణాలను కాపాడుకోవాలని, అదే వారి జీవితలక్ష్యం కూడాను. దారి పొడుగునా, అంగుళానికి ఒక్కొక్క శవం, అంతకంటే హెచ్చు. సగం చచ్చిపోయి, చావుకోసాన్ని యెదురుచూస్తూ, తపస్సుచేస్తూ పారిపోతున్న మన ప్రక్క భయంకరమైన నిశ్శబ్దంతో చూచే చావులో నున్న ముఖాలు, అబ్బ! ఆ దృశ్యాలు యీ జన్మలో మరిచిపోలేము."

ఆమె ఇంకా నిరీక్షిస్తూనేవుంది
ఎ వ రి కో స ం?
వచ్చే సంచికలో చదవండి